క్లుప్తంగా

వాటర్ కూలర్ వితరణ



వాటర్ కూలర్ బహూకరిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, శ్రీనివాసరావు

తిమ్మాపూర్: మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమ్మనపల్లి శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా శ్రీనివాసరావు మహాత్మానగర్ లోని మానసిక దివ్యాంగుల పాఠశాలకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో వాటర్ కూలర్ అందజేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థుల సమక్షంలోనే కేక్ కట్ చేశారు. నుస్తులాపూర్, రామకృష్ణ కాలనీ, మక్తపల్లె గ్రామాల్లో శ్రీనివాసరావు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తుమ్మనపల్లికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, కేడీసీసీబీ డైరెక్టర్ అలువాల కోటి, నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, వినయ్, మాచర్ల అంజయ్య, కొండల్‌రావు, సమద్, బుదారపు శ్రీనివాస్, చింతం చంద్రయ్య, రావుల కృష్ణ, పొట్ట శ్రీనివాస్, గుంటి మధు పాల్గొన్నారు.

నేడు కార్యకర్తల సమావేశం

చిగురుమామిడి: మండల కేంద్రంలోని మహాలక్ష్మి కల్యాణ మండపంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నామని పార్టీ మండల అధ్యక్షుడు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, మండలంలోని 17 గ్రామాల పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

గడ్డి కట్టలు దగ్ధం



మంటలను ఆర్పుతున్న ఫైర్‌సిబ్బంది

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి బిట్ల మోహన్‌కు చెందిన గడ్డి కట్టలు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో బుధవారం దగ్ధమయ్యాయి. ఫైర్‌సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేశారు. పాడి గేదెల కోసం నిల్వ చేసిన 800 గడ్డి కట్టలు కాలి బూడిదయ్యాయని, సుమారు రూ.యాభై వేల ఆస్తి నష్టం జరిగిందని రైతు బోరున విలపించాడు. ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ మృతి

తిమ్మాపూర్: మండలంలోని మహాత్మానగర్ గ్రామానికి చెందిన పాలవేణి గట్టు బాబు సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపల్లి వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రమాదంలో అతడి భార్య అక్కడికక్కడే మృతి చెందింది. మిగతా ముగ్గురు కరీంనగర్లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. శనివారం బాబు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు

సప్తగిరికాలనీ: సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని, వారి సర్వీసులు క్రమబద్ధీకరించబడి వారికి న్యాయం జరిగేవరకు వారి వెంట ఉంటానని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రిటైర్డ్ ఆర్‌జేడీ ఎల్.సుహాసిని అన్నారు. 23 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని బుధవారం సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల పోరాటం సత్యాగ్రహం లాంటిదన్నారు. సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

కరీంనగర్: తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరవధిక సమ్మె 23వ రోజుకు చేరింది. వీరి సమ్మెకు పోలు సత్యనారాయణ, రాజేశ్వరరావు, మహేశ్, డీటీయూ జిల్లా కన్వీనర్ అంజన్‌బాబు, సిరిసిల్ల జిల్లా కన్వీనర్ రామస్వామి, నరేశ్ సంఘీభావం తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షుడు బెజ్జంకి ఆంజనేయులు, అధ్యక్షుడు గుండా రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేశ్, ఉపాధ్యక్షులు రమేశ్, రవిచంద్ర, శ్రీనివాస్, భరత్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, పీజీసీఆర్టీలు, సీఆర్‌టీలు, ఐఈఆర్పీలు, సీఆర్పీలు, ఎంఐఎస్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, మెసెంజర్లు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



అయ్యప్పస్వామి ఆలయంలో మహా దివ్య పడిపూజ

జమ్మికుంట: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మంగళవారం రాత్రి మహా దివ్య పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన ఎలిమిల్ల రాజేంద్రప్రసాద్ పద్దెనిమిదో శబరి యాత్ర పురస్కరించుకొని బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం కన్నుల పండువగా జరిపించారు. మాలధారులు, భక్తులు వందలాదిగా తరలివచ్చారు. అయ్యప్పస్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఆలయ అర్చకులు శ్రీనివాస్‌శర్మ ,ప్రేమ్‌నారాయన్ వేదమంత్రోచ్ఛరణలు, శాస్త్రోక్తంగా నవవిధ అభిషేకాలు నిర్వహించారు. పడిపూజలో భక్తులు, స్వాములు భక్తి పారవశ్యంతో పులకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గురుస్వామి సిరిమల్లె జయేందర్, కమిటీ సభ్యులు గురుస్వాములు మనోహర్, వెంకటరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వీర్రాజు, శ్రీధర్, మురళీ, రాజేందర్, దామోదర్, మధు, సురేశ్ స్వాములు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో బుధవారం అయ్యప్పపడి పూజ ఆలయ పూజారి సుమన్‌శాస్త్రి, గురుస్వామి చింతం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిపించారు. వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తనుకు ప్రభాకర్ నివాసంలో నిర్వహించిన పడిపూజలో కేశవపట్నం భజన బృందం ఆలపించిన అయ్యప్పనామ సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అయ్యప్పదీక్షాపరులు, భక్తులు భిక్ష చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తిరుపతి, విండో చైర్మన్ సంజీవరెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ ప్రజాప్రజాప్రతినిధులు రామన్న, రామస్వామి, రాజకొరయ్య, బస్వయ్య, వ్యాపారులు నాయకులుపాల్గొన్నారు.



పూజలు చేస్తున్న రాజేంద్రప్రసాద్ దంపతులు

ఆలయానికి విరాళం

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయానికి మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన బొమ్మ మమత, శ్రీనివాస్ దంపతులు బుధవారం రూ. 5,116 విరాళం అందించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేశ్‌గౌడ్, బైరగోని కిట్టుగౌడ్, ఎలిగేటి రాములు, కల్లేటి మల్లేశం, మేడి శ్రీనివాస్ గౌడ్, బాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కేశవపట్నంలో అయ్యప్పపడిపూజ



చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో మిషన్‌భగీరథ నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంఘంవాడ ఏరియాలోని ట్యాంకుకు మిషన్‌భగీరథ నీరు సరఫరా అవుతోంది. నీరు ట్యాంక్‌లోకి వెళ్లే క్రమంలో పైపులైన్ లీకేజీతో నీరంతా వృథాగాపోతోంది. జీపీ, మిషన్‌భగీరథ సిబ్బంది లీకేజీకి మరమ్మతు చేయడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా లీకేజీకి తక్షణం మరమ్మతు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నాగరాజు, పంచాయతీ కార్యదర్శి, బొమ్మనపల్లి, సెల్ నంబర్: 9177967201

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



రంగాపూర్ కల్వరి చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్ నెల్సన్



జమ్మికుంట: పండ్లు పంపిణీ చేస్తున్న అసోసియేషన్ సభ్యులు, తదితరులు

హుజూరాబాద్: హుజూరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అంతా శుభం జరగాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లలో పిండి వంటకాలను చేసుకొని ఆరగించారు. మండలంలోని రంగాపూర్ కల్వరి చర్చిలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చర్చి పాస్టర్ డాక్టర్ నెల్సన్ కొత్త ఏడాదిలో తీసుకోవాల్సిన నిర్ణయాల గూర్చి చర్చించారు. అనంతరం ఏసు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ప్రయణించాలని అనంతరం కేక్ కట్ చేశారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

గన్నేరువరం: మండలంలోని గునుకులకొండాపూర్ చర్చిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్ అలువాల కోటి, గ్రామశాఖ అధ్యక్షుడు నాగపూరి శంకర్‌గౌడ్, కొర్వి తిరుపతి, బామండ్ల రవీందర్, కొర్వి శ్రీనివాస్, హన్మండ్ల నర్సయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణం, మండలంలోని గ్రామాల్లో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గతేడాదికి వీడ్కోలు, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. భక్తులు దేవాలయల్లో పూజలు చేశారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణంలోని స్పందన అనాథ ఆశ్రమంలో సామాజిక కార్యకర్త, ఫర్టిలైజర్ ప్రైవేటు ఎంప్లాయీస్ యునియన్ అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో కేక్, స్వీట్లు, బ్రెడ్, పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కవ్వంపల్లిని సన్మానిస్తున్న నాయకులు

కొత్త పంట రుణాలు పొందాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న, జాతీయ ఉత్తమ పీఏసీఎస్ అవార్డు గ్రహీత వెల్మ మల్లారెడ్డి, తదితరులు

చొప్పదండి: రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సంఘ పరిధిలోని 74 మందికి నాలుగో విడుతలో రూ.59.92 లక్షల రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ కాని రైతులకు కొత్త పంట రుణాలు అందిస్తామని జాతీయ ఉత్తమ పీఏసీఎస్ అవార్డు గ్రహీత వెల్మ మల్లారెడ్డి అన్నారు. చొప్పదండి పీఏసీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను బుధవారం సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రుణమాఫీ లబ్ధిదారులు సంఘం కార్యాలయం సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముద్దం మహేశ్‌గౌడ్, సీఈవో క్లోం తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, నాంపల్లి మల్లయ్య, లంబు రాజిరెడ్డి, సత్త నర్సయ్య, కొన్న తిరుపతిరెడ్డి, బండారి కొముర‌య్య, మంగలారపు మల్లారెడ్డి, దుర్గం పద్మ తదితరులు పాల్గొన్నారు.

శక్తి సదన్‌కు మతిస్థిమితం లేని మహిళ

కరీంనగర్ టౌన్: కిసాన్‌నగర్‌లో మతిస్థిమితం లేని ఓ మహిళను పోలీసుల సహకారంతో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు శక్తి సదన్‌లో చేర్పించారు. నాలుగైదు రోజులుగా కిసాన్‌నగర్‌లోని మైత్రి కన్వెన్షన్ ఎదురుగా మతిస్థిమితం లేని మహిళ సంచరిస్తుండగా.. వేణు గమనించి కరీంనగర్ త్రీటౌన్ సీఐ సహకారంతో అశోక్‌నగర్‌లోని శక్తి సదన్‌లో ఆశ్రయం కల్పించారు. సహకరించిన యువకులు శ్యామ్, శ్రీనివాస్, చిరంజీవి, భాను, శేఖర్, మచిందర్‌కు వేణు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ కెమెరాలు, బోర్డులు ప్రారంభం

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలోని 16వ డివిజన్ రాంనగర్‌లో సీసీ కెమెరాలు, కాలనీల సూచిక బోర్డులను కార్పొరేటర్ శ్రీకాంత్ బుధవారం ప్రారంభించారు. రాంనగర్ రోడ్ నంబర్ 8/ఏలో కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు, సూచిక బోర్డులను నూతన సంవత్సరం సందర్భంగా కార్పొరేటర్ అందుబాటులోకి తెచ్చారు.

అయ్యప్ప ఆలయ చైర్మన్‌గా అనిల్‌కుమార్

కరీంనగర్‌కల్చరల్: భగత్‌నగర్ హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయ చైర్మన్‌గా యాంగడ్ల అనిల్‌కుమార్‌ను నియమిస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు విడుదల చేసినట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి తెలిపారు. డైరెక్టర్లుగా కవిత, గంగం సత్యనారాయణ, గూడల కృష్ణ, కోమటిరెడ్డి అనంతరెడ్డి, కబీర శ్రీనివాస్, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఆలయ ప్రధాన అర్చకుడు మంగళంపల్లి రాజేశ్వరశర్మ ఉంటారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. అవకాశం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కొండా సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

గోదాం పునఃప్రారంభం

చిగురుమామిడి: మండలంలోని రేకొండలో దిహాలిక్ శ్రమజీవి కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటై దాదాపు 51 సంవత్సరాలు పూర్తయ్యాయని, సొసైటీ ద్వారా గతంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు తక్కువ ధరలకు రైతులకు విక్రయించామని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం రేకొండలో ఎరువుల గోదామును డీసీవో రామానుజంతో కలిసి పునఃప్రారంభించారు. రేకొండలోని రైతులతో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులకు చౌకగా ఎరువులు అందించామన్నారు. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు సొసైటీ ఎంతో తోడ్పాటునందించిందని, కొంతకాలం గోదాం మూలనపడగా తిరిగి సొసైటీని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రూ.ఇరవై లక్షల వడ్డీలేని వాటాధనాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇంకనుంచి రైతులకు తక్కువ ధరకు నాణ్యమైన ఎరువులు సరఫరా చేస్తామన్నారు. సొసైటీ అధ్యక్షుడు కొంరయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, రాజయ్య, సత్యనారాయణ, డైరెక్టర్లు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గోదాంను ప్రారంభిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

రుణమాఫీ నిధులు విడుదల

- రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ
- నాలుగో విడతలో 747 మందికి లబ్ధి

కరీంనగర్‌రూరల్: నాలుగో విడత రూ.2లక్షల రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. రెండు రోజుల నుంచి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులను జమ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల క్రితం నాలుగో విడత రుణమాఫీ ప్రక్రియను ప్రకటించగా.. కరీంనగర్ మండలంలో 747 మంది రైతులకు లబ్ధి జరిగింది. ప్రస్తుతం రుణమాఫీ నిధులు రూ.6,29,58,168 విడతలవారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 12 డిసెంబర్ 2018 సంవత్సరం నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు తీసుకున్న పంట రుణాలు, రెన్యూవల్స్ రుణాలను పరిగణనలోకి తీసుకొని పంట రుణాల మాఫీ ప్రక్రియను ప్రారంభించింది. కటాఫ్ తేదీ ప్రకారం కరీంనగర్ మండలంలో మొత్తం 4,933 మంది రైతులకు నాలుగు విడతల్లో కలిపి రూ.34,92,89,002 నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే పలు సాంకేతిక కారణాలతో 500 మందికి పైగా రైతులకు రుణమాఫీ కాలేదు. మాఫీ పొందని రైతులు మళ్లీ వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించినా ఎవరూ ముందుకు రాలేదు.

ఈ రైతులకు మాఫీ అయ్యేనా..?

రూ.2లక్షల కంటే ఎక్కువ ఉన్న రైతుల రుణాల మాఫీపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మాఫీ కాని వాళ్లలో ఎక్కువగా సన్న, చిన్నకారు రైతులే ఉన్నారు. సాగు కోసం, కుటుంబ అవసరాలు, పిల్లల ఉన్నత చదువుల కోసం ఒకే కుటుంబంలో వేర్వేరు వ్యక్తుల పేరిట తీసుకున్న రుణాల మొత్తం రూ.2లక్షలు దాటింది. అయితే రూ.2లక్షల కంటే ఎక్కువగా రుణమున్న రైతులు మిగతా డబ్బులను బ్యాంకుల్లో చెల్లిస్తే ప్రభుత్వం మాఫీ చేయాలని పలువురు రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

చిగురుమామిడి: హుస్నాబాద్ నియోజకవర్గ పద్మశాలీ సేవా సంఘం ప్రధాన కార్యదర్శిగా గాజుల భగవాన్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దూడం నాగభూషణం ఎన్నికయ్యారు. ఈసందర్భంగా చిగురుమామిడి మండల పద్మశాలీ సంఘం నాయకుడు బింగి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు ఎన్నికైన వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని మార్కెండేయస్వామి దేవాలయంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరగా భగవాన్, నాగభూషణం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బింగి వెంకటేశ్, తౌటు గంగారాం, బింగి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, గాదాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

హుజూరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు 42 శాతం వాటా కల్పించాలని కోరుతూ హైదరాబాద్‌లో 3న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించే బీసీ రిజర్వేషన్ల అమలు సాధన సభకు పార్టీలకతీతంగా తరలి రావాలని ఉమ్మడి జిల్లా బీసీ సంఘం బాధ్యుడు సాయి కృష్ణ కోరారు. బుధవారం పట్టణంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకు సభ నిర్వహిస్తున్నామని, బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా బాధ్యులు లక్ష్మణామూర్తి, శ్రీనివాస్, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఫ్లెక్సీలు చించినవారిని శిక్షించాలి

రామడుగు: మండలంలోని గుండి, కోరటపల్లి, కొక్కెరకుంట, వన్నారం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపేశారు. బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదుతో బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఫ్లెక్సీలు చింపిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని లంక మల్లేశం, తిరుపతిగౌడ్, రాజు, శ్రీనివాస్, భరత్, లక్ష్మన్, సుమంత్, భూమయ్య, ప్రశాంత్ పోలీసులను కోరారు.

మహర్ మృతులకు నివాళి



అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్ : మహారాష్ట్రలోని బీమా కోరెగావ్‌లో పీష్వాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహర్ మృతులకు బుధవారం మాల మహానాడు నాయకులు నివాళి అర్పించారు. ఈసందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బీమా నది ఒడ్డున మహర్లు పీష్వా బ్రాహ్మణ సైన్యంతో వీరోచితంగా పోరాడగా యుద్ధంలో పన్నెండు మంది మృతి చెందారని, వారి స్మారకార్థం అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం స్మారకస్తూపం నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. జనవరి 1న వీరమరణం పొందినవారి స్మారకార్థం కార్యక్రమం నిర్వహించామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సొల్లు బాబు, పాక సతీశ్, పసుల స్వామి, సందేలా వెంకన్న, చొడమల్ల నరేశ్, కోడం నర్సింగం, ఆకునూరి అచ్యుత్, సాగర్, కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

ఇటుకబట్టీ కార్మికులకు భోజనం

కరీంనగర్‌రూరల్: బొమ్మకల్‌లోని ఇటుకబట్టీ కార్మికులకు బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం అందించారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జీ చైర్మన్ చింతల కిషన్‌పటేల్, సభ్యులు పాల్గొన్నారు.

రేపు బీసీల మహాసభ

విద్యానగర్: ఈనెల 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే బీసీల మహాసభలో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.

ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలి

గన్నేరువరం: మండలంలోని హన్మాజిపల్లె గ్రామంలో అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయాలని సీపీఐ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇళ్ల స్థలాల పంపిణీ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. పట్టాలు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటివరకు పట్టాలు ఇవ్వకపోవడం బాధాకరమని, పట్టాల పంపిణీ అనంతరం ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపడితే అర్హులకు న్యాయం జరుగుతోందన్నారు. సమావేశంలో నాయకులు కూన మల్లయ్య, మొలుగూరి ఆంజనేయులు, దుర్మట్ల రాజమల్లు, దాసరి రవి, పూజారి మల్లయ్య, అనవేని లక్ష్మణ్, పూజారి రాజయ్య, రవి, బత్తిని సంపత్, ఎండీ నయీమ్, తదితరులు పాల్గొన్నారు.



హన్మాజిపల్లెలో మాట్లాడుతున్న నాయకులు